విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యతచ్చి వేగంగా పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో గడపగడపకు మన ప్రభుత్వం అభివృద్ధి పనుల పురోగతిపై ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యటించి ప్రజల కోరిక మేరకు మంజూరు చేసిన అభివృద్ధి పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సచివాలయం వారీగా అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ 20 లక్షలు నిధులు మంజూరు చేస్తుందని, ఈ నిధులతో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రధాన ఉద్దేశం అన్నారు. అధికారులందరూ కూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అన్ని అభివృద్ధి పనులను ఆగస్టులోగా పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. మంజూరైన పనులను మొదలుపెట్టడం, పూర్తయిన పనులకు బిల్లులు అప్లోడ్ చేయడం, బిల్లులు మంజూరు చేయడం వంటి వివిధ దశలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు వారి పరిధిలో ఇంకా మొదలు పెట్టని అన్ని పనులను వేగంగా మొదలుపెట్టాలని ఆదేశించారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈలు అశోక్ కుమార్, రంగవర ప్రసాద్, సంపత్ కుమార్, మదరస అలీ,సిపివో సాలెంరాజు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎఆర్‌టి సరోగసి కేంద్రాలను తనిఖీ చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో నూతనంగా ఏర్పాటయ్యే ఏఆర్టి, సరోగసి కేంద్రాలను సభ్యులందరూ సమిష్టిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ యంహరి నారాయణన్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పిసి, పి ఎన్ డి టి, ఏఆర్‌టి, సరోగసి చట్టాలను జిల్లాలో సక్రమంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో లింగ నిష్పత్తి ప్రతివేయి మంది పురుషులకు 914 మంది స్త్రీలు ఉన్నందున, ఆకస్మికతనిఖీలు చేసి లింగనిర్ధారణకు పాల్పడుతున్న వారిపైచట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవా లన్నారు.నూతనంగా ఏర్పాటు చేసే ఏ ఆర్ టి, సరోగసి కేంద్రాలను సభ్యులందరూ సమిష్టిగా తనిఖీలు నిర్వహించి సవివరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కమిటీ సభ్యులైన జిల్లా మొదటి అదనపు జడ్జి జి కబర్ది మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న ఏ ఆర్ టి క్లినిక్స్, సరోగసి క్లినిక్స్, స్కానింగ్ సెంటర్లు తదితర కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ ఆమోదం కొరకు ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జి వెంకట ప్రసాద్ అందించారు. ఈ సమావేశంలో సభ్యులు డాక్టర్ గీతా లక్ష్మి, ఎన్ జి ఓ కవితా రెడ్డి, లీగల్ కన్సల్టెంట్ రూప, డి.ఎస్.పి శివాజీ రాజు పాల్గొన్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 39/1 మెక్లిన్స్ రోడ్, 39/3 అరిగల వారి వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఏ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేసిన తహశీల్దారు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలంలోని జువ్వలదిన్నె సిద్దవరం వెంకటేశ్వర పాలెం గ్రామ సచివాలయాలను శనివారం బోగోలు తహశీల్దార్ పసుపులేటి హేమంత్ తనిఖీ చేశారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రెవెన్యూ పరంగా ఏదైనా సమస్యలు ఉన్నాయా? వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులకు సూచనలు చేశాడు సచివాలయాలలో నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ స్పందన క్యాలెండర్ నిర్వహణ వంటి అంశాలపై సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, గ్రామ రెవెన్యూ అధికారి కిరణ్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మహానాడు కు తరలిన తెలుగు తమ్ముళ్ళు

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున కావలి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు మహానాడుకి భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. కావలి నియోజకవర్గం నుండి 60 కార్లు ఏర్పాటు చేసుకొని కోలాహలమైన వాతావరణంలో పసుపు మయంతో మహానాడుకి బయలు దేరారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మా ట్లా డు తూ మహానాడుకి వచ్చేవారి సంఖ్య అధిక మైందన్నారు. ఆర్టీసీ వారిని కోరిన బస్సు లు ఇవ్వని కారణంగా ఎవరి ప్రయత్నాల్లో వారు వస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ వైఖరికి బస్సులు ఏర్పాటు చేయక పోవడమే ఒక నిదర్శనంగా తెలిపారు. బస్సులు ఇవ్వకపోయినా, కొత్త కొత్త జీవోలు తెచ్చినా తెలుగుదేశం కుటుంబ సభ్యులు తగ్గేదే లే దన్నారు.

అవినీతికి మారుపేరైన కమిషనర్ ను తిరిగి ఎలా తెచ్చారు

- జనసేన నాయకుడు సిద్దు

విశాలాంధ్ర - కావలి : మున్సిపాలిటీని ప్రక్షాళన చేస్తానన్న ఆర్డీవో శీనానాయక్ అవినీతికి మారుపేరైన మున్సిపల్ కమిషనర్ శివారెడ్డిని మళ్ళీ ఎలా తెచ్చారని జనసేన నాయకుడు సిద్దు ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కావలిలో పండ్ల బండి నుంచి రియల్టర్ల దాకా ప్రతి పనికి ఒక రేటు కట్టి దోచుకున్న మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి పై అనేక ఆరోపణలు పట్టణంలో వ్యాపించగా, దీర్ఘకాలిక సెలవుపై పంపించి మరలా తీసుకు రావటం వెనుక మరలా ఎలాంటి ఒప్పందం జరిగిందో తెలపాలన్నారు. కమీషనర్ సెలవుపై వెళ్లిన రెండోరోజే మీడియా సమావేశంలో కావలి మున్సి పాలిటీని ప్రక్షాళన చేస్తానన్న ఆర్డీఓ శీనానాయక్ ఇప్పుడు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పట్టణంలో దోపిడీ దారులకు కాలువలు, కుంటలు ఆక్రమించుకునే రియల్టర్ల కు కమీషనర్ శివారెడ్డి మద్దతిస్తు భారీ ముడుపులు అందుకుం టున్నారన్నారు. ఇలాంటి కమిషనర్ పై ప్రయివేటు కేసులు వేసి ఎసిబి అధికారులకు పట్టిస్తామన్నారు. తుమ్మలపెంట రోడ్డు, వైకుంతపురం బ్రిడ్జి, మున్సిపల్ మినీ స్టేడియం ఇలా అన్ని శిలాఫలకాలే తప్ప ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదన్నారు. మా అధినాయికుడు పవన్ కళ్యాణ్ పై ఫ్లెక్సీలు వేస్తే, ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పై కూడా ఎలాంటి ఫ్లెక్సీలు వేయాలో మాకు తెలుసు అన్నారు. అభివృద్ధి చేయమని అవకాశం ఇస్తే దోపిడీ, అరాచకాలు చేయటం మంచిది కాదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యాక్రమంలో జనసేన సీనియర్ నాయకులు తోట శేషయ్య, రూరల్ మండల అధ్యక్షుడు తిరపతి స్వామి, బోగోలు మండల నాయకులు చంటి, విద్యార్థి నాయకులు విజయ్, తోట సాయి, విజయ్ సాజిద్, మోహిద్, వాహిద్, సయ్యద్ పాల్గొన్నారు.

మహానాడులో కాకర్ల సురేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామా రావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరంలోని మహానాడులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ సందడి చేశారు.

రెండు రోజులు జరిగేటువంటి మహానాడు స్టేజి పైన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ కు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం చుట్టు పక్కల భారీగా ఫ్లెక్సీలు కటౌట్లతో మహానాడులో కాక పుట్టిస్తున్నాడు. ఉదయగిరి నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తూ ముందుకు సాగుతున్న కాకర్ల సురేష్ మహానాడు స్టేజీపై కనపడటంతో నియోజకవర్గ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మహానాడు చుట్టూ 40 భారీ ఫ్లెక్సీలు సుమారుగా 50హోర్డింగ్ లు ఏర్పాటుచేసి ఎవరి కాకర్ల సురేష్ ఏ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి అని మహానాడులో చర్చ రేగే విధంగా కటౌట్లను ఏర్పాటు చేశారు అంతేకాకుండా మహానాడులో రాష్ట్ర నాయకులతో భేటీ అవుతూ సందడి చేశారు. అనంతపురం ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి, పర్చూరు శాసనసభ్యులు ఏలూరు సాంబశివరావు, రేపల్లె మాజీ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తదితర నాయకులతో వరుసగా భేటీ అవుతూ మహానాడులో కాకర్ల సురేష్ ముందుకు సాగుతున్నారు మహానాడు స్టేజి పైకి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కాకర్ల సురేష్ కు స్వాగతం పలికారు.

పొల్యూషన్ నిర్మూలన పై అవగాహన

విశాలాంధ్ర - ఉలవపాడు : కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఉలవ పాడు లో శనివారం వాహన చోదకులకు పొల్యూషన్ పై కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి మహమ్మద్ రఫీ ఎస్సై తిరువీధుల త్యాగరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి మాట్లాడుతూ ఉలవపాడు మండలంలోని ప్రతి ఒక్క వాహనాల డ్రైవర్లు ముఖ్యంగా తెలుసుకోవాల్సిన అంశాలు ఏమిటంటే మీ వాహనములు ఎక్కువ పొల్యూషన్ రాకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే ముందుగా మీ వాహనాలను ప్రతినెల మీ దగ్గరలోనే సర్వీస్ సెంటర్ వద్దకు తీసుకువెళ్లి సర్వీస్ చేయించు కోవాలన్నారు. వాహనములు పార్కింగ్ చేసే సమయంలో తప్పని సరిగా ఇంజన్ ఆఫ్ చేయాలని పట్టణ ప్రాంతాల్లో కూడా సిగ్నల్ వేసి ఉండే సమయంలో ఆలస్యమైతే తప్పనిసరిగా మీ వాహనంలో ఇంజి న్లు ఆఫ్ చేసుకోవాలని దీనివల్ల పొల్యూషన్ నిర్మూలన చేయవచ్చని ప్రజలను రోగాల బారి నుండి కాపాడవచ్చన్నారు. ఈ అంశాన్ని ప్రతి ఒక్క వాహనం నడిపే డ్రైవర్లు. గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ఎస్.ఐ.తిరువీధుల త్యాగరాజు. మాట్లాడుతూప్రతి ఒక వాహన చోదకుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పొల్యూ షన్ పై అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోనే ఆటో కార్మికులు వాహన చోదకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శనివారం కావలి ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలోని పలు విభాగాలలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రూ.1 కోటి 50 లక్షలతో నిర్మాణం లో ఉన్న నూతన భవనాన్ని అయన పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీసి మెరుగైన చికిత్స అందించాలంటూ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ సుబ్బారావుకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల డాక్టర్లు, ఏఎన్ఎంలు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

రాపూరు లో గడప గడపకు ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు:గడప గడపకు ఎంఆర్ పిఎస్ టార్గెట్ 50 డేస్ గో టు ది విలేజ్ కార్యక్ర మంలో భాగంగా రాపూరు మండలం లోని పులిగిలిపాడు గ్రామంలో నిర్వహించారని వెంకటగిరి నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జి గోవిందరంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో గోవింద రంగయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగలకు రాజకీయంగా సమ ప్రాధాన్యత సాధించుకోవలసిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు బిరుదులు శేఖర్, తోమాటి ఎల్లయ్య, శాసన రత్నయ్య, టిడిపి నాయకులు శాసన రమణయ్య పాల్గొన్నారు. ఈనెల 31 వ తేదీన రాపూరు పట్టణంలో జర గాల్సిన మాదిగల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని జూన్ రెండో తేదీకి వాయిదా వేసినట్టు ప్రకటించారు.

వినయ్ రెడ్డి తాగునీటి ఫ్రీజర్ వితరణ

విశాలాంధ్ర- ఉదయగిరి: ఉపాధి హామీ కార్యాలయానికి మాజీ సొసైటీ అధ్య క్షులు మూలే వినయ్ రెడ్డి తాగునీటి ఫ్రీజర్ శనివారం వితరణ చేశారు. మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి రోజు అనేకమంది ప్రజలు పలు కార్యక్రమాలపై కార్యాలయానికి వస్తు పోతూ ఉంటారు. వేసవిలో ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో చల్లని తాగునీటి ఫ్రీజర్ వినయ్ రెడ్డి అందించి దాతృతం చాటుకున్నారని పలువురు ఆయన అభినందించారు. ఫ్రీజర్ ని స్థానిక ఏపీవో శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడప ముగింపు సభను దిగ్విజయం చేద్దాం..

- వైసిపి రాష్ట్ర యువజన నాయకులు కడివేటి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: గడప గడప ముగింపు సభను దిగ్విజయం చేద్దామని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు కడివేటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏంతో ప్రజాదరణ పొందిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఈ నెల 28 వ తేది ఆదివారం తో ముగిస్తుంది. దాంతో నియోజకవర్గ స్థాయిలో భారీ ముగింపు సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామం వేదిక కానుందన్నారు.ఈ నెల 28 వ తేదిన మధ్యాహ్నం 4 గంటలకు మనుబోలు నుంచి 17 బస్సుల్లో 1500 మంది తో సభా ప్రాంగణానికి బయల్దేరు తామన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు, నాయకులు, కార్య కర్తలు తప్పక పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముగింపు సభను విజయవంతం చేయడమే మంత్రి కాకాణి కు మనమిచ్చే అసలైన బహుమతి అన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర -వరికుంటపాడు: వరికుంటపాడు బస్టాం డ్ సమీపంలో కొరియర్ బాయ్‌ను గుర్తు తెలియని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రకాశం జిల్లా కోవిలంపాడు కు చెందిన షేక్ షంషర్ (30) మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పామూరు కొరియర్ ఆఫీసులో సూపర్వైజర్ గా పనిచేస్తున్న అతను రోజువారి విధులు నిర్వహించే వ్యక్తి విధులకు రానందున అతనే స్వయంగా కొరియర్ డెలివరీ చేసే క్రమంలో వరికుంటపాడు బస్టాండు సమీపంలో బ్రహ్మం గారి గుడి దగ్గర రోడ్డు పక్కన వాహనాన్ని ఆపుకొని ఉండగా గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై మృతి చెందాడు. వరికుంటపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని హాస్పిటల్ కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం గౌరవరం వద్ద కలకత్తా - చెన్నై జాతీయరహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీ కొట్టింది. ఇద్దరు మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వలేటివారిపాలెం మండలం మాలకొండ నుంచి నెల్లూరుకి వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు నెల్లూరుకి చెందిన వారిగా గుర్తించారు. కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహానాడులో కాకర్ల సురేష్

విశాలాంధ్ర- ఉదయగిరి: టిడిపి మహానాడులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత నియోజకవర్గం టిడిపి నాయకులు కాకల సురేష్ మహా నాడు సందడి చేశారు. శనివారం రాజమహేంద్రవరంలో జరిగిన టిడిపి మహానాడులో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతో స్టేజి పంచుకోవడం విశేషం. ఈ సందర్భం గా కాకల సురేష్ ఆధ్వర్యంలో సభా ప్రాంగణం చుట్టూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకున్నాయి. పలువురు టిడిపి నాయకులతో నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధి అన్నా క్యాంటీన్, సంజీవిని, ఆరోగ్య రథం, పెళ్ళికానుక, అనారోగ్యలకు, అభాగ్యులకు ఆర్థిక సాయం సేవలను వారు కొనియాడారని తెలిపారు. ప్రతినిత్యం నియోజకవర్గ ప్రజలతో కలియ తిరుగుతూ మహానాడు స్టేజిపై సురేష్ కనిపించడంతో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ఆనం దంతో హర్షధ్వానాలు చేశారు.టిడిపి రాష్ట్ర నాయకులతో భేటీ అయి నియోజకవర్గ సమస్యలను వివరిస్తూ ఉత్సాహంగా కనిపిం చారు. అనంతపురం ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు రేపల్లె మాజీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తో వరుసగా భేటీ అయ్యారు.

విశాలాంధ్ర-మర్రిపాడు: మహానాడు లో మర్రిపాడు నాయకులు పాల్గొన్నారు. రాజ మండ్రి లో ని రాజ మహేంద్రవరం సమీపంలోని వేమగిరి లో జరుగుతున్న టిడిపి మహానాడు కార్యక్రమానికి మర్రిపా డు మండలం నుండి టీడీపీ మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం మర్రిపాడు మండలం నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివెల్లి మహానాడులో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలగాల వెంకటే శ్వ ర్లు, మధుసూదన్ రెడ్డి, కర్రావుల శ్రీనివాసులు, మాదు పూరు చంద్రబాబు, శాకాపురం సురేష్ పాల్గొన్నారు.

పెంచల కోన ఆలయ శాశ్వత అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షే త్రమైన పెంచల కోన లో స్వయం భువు శ్రీపెను శిల లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానంలోని శాశ్వత అన్నదానంకు వైఎస్ ఆర్ కడప జిల్లా బద్వేలు మండలం అశోక్ నగర్ కు చెందిన ఊరబిండి పెద్ద నరసింహారెడ్డి-వెంకట రత్నమ్మ స్వామి వారి శాశ్వత అన్నదాన పథకంకు రాజ పోషకులు ఒక లక్షా నూట పదహారు రూపాయలు విరాళంగా ఆలయ ప్రాంగణం లో ఆలయ ప్రధాన అర్చకుల ద్వారా ఆలయ సిబ్బందికి అందించారు.

వాలంటీర్ల సేవలు అద్భుతం: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకా లను ప్రజలకు అందిస్తున్న వాలంటీర్ల సేవలో అద్భు తం అని నెల్లూరు పార్లమెంటుసభ్యులు ప్రభాకర్ రెడ్డి కొని యాడారు. నెల్లూరు రూరలు నియోజకవర్గంలోని శనివారం 41వ కార్పొరేషన్ డివిజన్లోని పరమేశ్వరి నగర్ లో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ మరింతగా సేవలందించాలని ఆయన సూచిం చారు. అత్యుత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర పుర స్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కువ్వాకుల విజయలక్ష్మి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య హరిబాబు యాదవ్, పాలకీర్తి రవి కువ్వాకుల బాబ్జి, స్థానిక వైసీపీ నాయకులు మహేశ్వరీ, శివ, సమీర్, వాలంటీర్లు, పాల్గొన్నారు.

ముగిసిన వాలంటీర్లకు వందనం

విశాలాంధ్ర- ఉదయగిరి: మండలంలో వాలంటీర్లకు వందన కార్యక్రమం శనివారం ముగిసింది. మండలంలోని జి చెరువుపల్లి నేలటూరు సచివాలయ పరిధిలోని వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం జి చెరువుపల్లి చెర్లోపల్లి గీత తిరుపతమ్మ అధ్యక్షతన జరిగింది. నేలటూరు సర్పంచ్ పద్మ అధ్యక్షతన ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థ వల్ల ప్రజలకు సేవలు సులువుగా అందుతున్నాయన్నారు. ఎలాంటి లంచాలు ఆశించ కుండా నిస్వార్థంతో వాలంటీర్లు చేస్తున్న సేవలు అభినంద నీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ వాలంటరీ ద్వారా అందించడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిలు ఖాదర్ కరిముల్లా, ఆంజనేయులు, షేక్ హీనా చెన్నయ్య, రమణయ్య , రాములు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భక్తులకు రుచికరమైన భోజనం వడ్డించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంకు వచ్చు భక్తులకు పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన, రుచికరమైన భోజనం వడ్డించాలని కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శనివారం మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం సందర్శించి పూజలు నిర్వహించి ఆలయ పరిసరాలను నిశితంగా పరిశీలించారు.అన్నదాన కార్యక్ర మాన్ని దగ్గర ఉండి పరిశీలించి పర్యవేక్షించారు. భోజనం నాణ్యతలో రాజీ పడవద్దని అధికారులకు సూచిం చారు. భక్తులను స్వామి అని పిలవాలని సిబ్బందికి తెలిపారు.అనంతరం కేశ కందన శాల, గోశాల పరిశీలించారు లడ్డు కౌంటర్ దగ్గర కొంతసమయం కేటా యించారు. కొండపైన ఉన్న పలు దుకాణాలను తనిఖీ చేసి అధికధరలకు విక్రయించకుండా దేవాదాయ ధర్మాదాయశాఖ నిబంధనల మేరకు వస్తువులను అమ్మాలని సూచించారు. అనంతరం ఆలయంలోని పరిసరాలను పరిశీలించి అధికా రులకు పలు సూచనలు చేశారు. విషయం ఏమిటంటే ఎమ్మెల్యే గా కాకుండా సామాన్య భక్తుడిలా ఉదయం 7.30 గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు అన్నదానం కార్యక్ర మంలో పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి కె బి శ్రీనివాస రావు, కందుకూరు డీఎస్పీ రామచంద్ర, గుడ్లూరు సీఐ సుబ్బారావు, స్థానిక ఎస్సై బి.బాలు మహేంద్ర నాయక్,నాయకులు ఇంటూరి హరిబాబు,యాళ్ల శివకుమార్ రెడ్డి,పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,తోకల కొండయ్య, వసంతరావు,వరికూటి కృష్ణా రెడ్డి,అనుమోలు వెంకటస్వామి, సర్పంచ్ లు దేగా వెంకటేశ్వర్లు, ఓబులుకొండయ్య ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నారాయణ, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాపం పసివాడు పేదలపై స్పందించారు ఫ్లెక్సీలు

అడ్డుకున్న సీఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జ్యోతిరావు పూలే సర్కిల్ వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా స్థానిక నగర సీఐ అడ్డుకున్నారు. వైసిపి వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు లేని అభ్యంతరం మాకు ఎక్కడి నుంచి వచ్చింది. జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్నిలదీశారు.ఎంతసేపటికి ఒప్పుకోక పోవడం తో రెండు రోజుల్లోగా ఈ ఫ్లెక్సీలు తొలగించకపోతే జనసేన పార్టీ తరపున నిరసన ఉధృతం చేస్తాము. ప్రతి ఫ్లెక్సీ పక్కన జనసేన ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. 450 కోట్ల రూపాయల ఆర్థిక నేరం మోపబడి,వేల కోట్ల పైబడి సంపాదన కలిగి ఉన్న జగన్ పేదల పెన్నిధి.. సొంత సంపాదన నుంచి పేదలకు ఏనాడు ఒక రూపాయి ప్రజలకు ఇచ్చినట్టు లేదు. స్థానికంగా ఇసుక గ్రావెల్ రూపంలో అక్రమంగా దోచుకు తింటున్న పెత్తందారులు వైసీపీకి నాయకులు కాదా.ప్రజలను పల్లకిలో కూర్చోబెట్టడానికి వచ్చిన మా నాయకు డు ఎవరి పల్లకి మోయడానికి సిద్ధం గా లేరు. కోట్ల రూపాయల సొంత సంపాదిన నుంచి పేద ప్రజలకు పంచిస్తున్న మా పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే లేదంటూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ నిరసన చేపట్టారు. నగరంలో పలుచోట్ల పెద్దలకు పెత్తందారులకు జరిగే యుద్ధం అం టూ జగన్ ఫ్లెక్సీల పై నిరసన ప్రదర్శిస్తూ పాపం పసివాడు అనే జగన్ ఫ్లెక్సీ ఏర్పరచి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పేదలు ఎవరు పెత్తందారులు ఎవరు అనేది ప్రజలు తెలుసుకోకుండా లేరు.రాష్ట్రం మొత్తం మీద ఇసుక గ్రావెల్, సిలికాన్ అక్రమ మైనింగ్ తో సంపాదిస్తూ ప్రజా ధనం దోచుకుంటోందని, వైసిపి నాయకులు పెత్తందారులు కాదా? పేదల భూముల అక్రమంగా దోచుకుంటున్నది వైసీపీ పెత్తం దారులు కాదా..? జనసైనికుల మనోభావాలు దెబ్బతీస్తూ ఏర్ప రిచిన పోస్టర్లకు పోస్టులకి అభ్యంతరం వ్యక్తపరుస్తూ అధికారులు కలవడం జరిగింది. ఈ రెండు మూడు రోజుల లోపల ఇక ఈ ఫ్లెక్సీలు తీసివేస్తే సరసరి లేకపోతే ఎక్కడెక్కడ అయితే ఈ ఫ్లెక్సీల ఏర్పాటు చేసారో మేము కూడా ఫ్లెక్సీల ఏర్పరిచే హక్కు మాకు ఉందని తెలుపుతామన్నారు. నగర ఎమ్మెల్యే పలుమార్లు ఫ్లెక్సీల నిషేధం గురించి ప్రస్తావించారు. ఫ్లెక్సీలు నగరంలో పలుచోట్ల ఏర్పాటు చేశారు. తమ పెత్తందారుల ఫ్లెక్సీలు మాత్రం ఎక్కడైనా వేయచ్చు. ఇంకెవరూ వెయ్యకూడ దనేది దీని అర్థమా? అనేది తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ప్రశాంత్ గౌడ్, సుధీర్ బద్దిపూడి, షాకీర్, శివ, బాలు, వినోద్, శ్రీకాంత్, చిన్న రాజా, అమీన్, షాజహాన్, మౌనిష్, వర, వర్షన్, సాయి,షారు, ఋషి, ప్రసన్న, హేమచంద్రయాదవ్,రాము పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడంలో వలంటీర్లది కీలకపాత్ర: సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: ప్రభుత్వం ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో వలంటీర్ల ది కీలకపాత్ర అని పోకూరు సర్పంచ్ పర్రె కనకరత్నం అన్నారు. శనివారం మండలంలోని పోకూరు గ్రామ సచివాలయంలో వలంటీ ర్ల వందనం కార్యక్రమంలో ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, మండల వ్యవసాయశాఖ అధికారి యం. హేమంత్ భరత్ కుమార్ సర్పంచ్ పర్రె కనకరత్నం, కార్యదర్శి అబ్దుల్ ఖారీ ఆధ్వర్యంలో వలంటీర్లను ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్రె కనకరత్నం మాట్లాడుతూ ప్రతి 50ఇళ్లకు ఒక వలంటీర్ ను నియమించి ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరవేసిన ఘనత సీ.యం.జగన్మోహన్ రెడ్డి కె దక్కు తుందన్నారు. వలంటీర్ల కు తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్రె జగదీష్, అత్తోట చెన్నయ్య, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైసిపి పెత్తం దారుల వల్ల పేదలకు ఇబ్బంది: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కోవూరు నియోజక వర్గంలో అంగవైకల్యంతో ఉన్న అహమ్మద్ అనే మరి కొందరు వ్యక్తులతో పాటు మరి కొంత మందికి చెందిన 30 ఎకరాల భూమిని వైసీపీ పెత్తం దారులు ఆక్రమించాలని చూస్తున్నారు. కోవూరు వైసిపి నాయకులు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పినట్టు అందరం కలిసి ఈ వైసిపి పెత్తం దారులను ఎదుర్కోవాలన్నారు. కోవూరు నియోజక వర్గం ముదివర్తిలో అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న ఇద్దరితో పాటు మరి కొందరికి చెందిన 60 ఎకరాల భూములను బలవంతంగా తీసుకుని వారికి భూములకు సంబంధం లేదని స్థానిక వైసిపి పెత్తం దారులు అజమాయిషీ చేయిస్తున్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు సుదీర్ బద్ధిపూడి బాధితుల వద్దకెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ దాదాపు 50 సంవత్సరాలు పైబడి స్వాధీన అర్హత కలిగి, పన్నులను కరెంటు బిల్లును చెల్లించుకుంటున్న బాధితులకు స్థలానికి ఎందుకు సంబంధం లేదంటూ స్థానిక వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారు. అనేక మార్లు తహశీల్దారుని, కలెక్టర్‌ని బాధితులు కలిసినా ఉపయోగం లేకపోయింది. స్థానిక ఎమ్మెల్యే మద్దతుతో స్థానిక నాయకులు అరాచకంగా ప్రవర్తిస్తూ భూమి తమది అంటే ఎక్కడ చంపేసే పరిస్థితి వుందని ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఈ స్థలాలు విషయమై ఎదురు తిరిగిన ఒక మహిళ ను ఊరు నుంచి గెంటేయించారు. ఈ విషయమై వారికి న్యాయం జరిగే వరకు జనసేన తరఫున అండగా నిలబడతామన్నారు. ప్రజలందరూ కలిసి ఉమ్మడిగా ఎదుర్కొని తగిన బుద్ధి చెప్పా లన్నారు. రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వం జనసేన అధికారంలోకి వస్తే మీరు చేసిన దోపిడీలు మొత్తం కక్కిస్తామన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఎమ్మెల్యే గెలిచిన ప్రసన్న ప్రజలను కన్నబిడ్డలుగా చూసుకోవాల్సింది పోయి పేదలకు భూములు అన్యాయంగా లాక్కుంటుంటే వాళ్ళని ప్రోత్సహించడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు జనసేన నాయకులు సుధీర్, ప్రశాంత, షాజహాన్, హేమచంద్ర యాదవ్, ప్రసన్న పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లు బాధితులకు అందజేత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పోగొట్టుకున్న 212 సెల్ ఫోన్ లను ఛేదించి బాధితులకు ఎస్పీ కె. తిరుమలేశ్వర రెడ్డి అప్పగించారు. 50 లక్షలు విలువ గల 212 సెల్ ఫోన్ లను బాధితులకు స్వయంగా ఎస్పీ అందించారు. ఇప్పటి వరకు రూ.90 లక్షలు విలువ గల 405 సెల్ ఫోన్లను బాధితులకు అందించారు. మొత్తం 3054 ఫిర్యాదులు స్వీకరించారు. అందులో పూర్తి సమాచారంలేని ఫిర్యాదులు పోగా 2429 ఫిర్యాదులు నమోదు చేశారు. నేటి ఆధునిక సమాజంలో మొబైల్ ఉపయోగించడం నిత్యజీవితంలో ఒక భాగమైపోయింది. సరైన బిల్లులు లేని కొత్త, సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్స్ ఎవరూ కొనవద్దని ప్రజలకు సూచించిన ఎస్పీ మొబైల్ హంట్' సేవలను ఒక్క మెసేజ్ తో స్పందించి రికవరీ నెల్లూరు పోలీసులు మొదలు పెట్టారు. జిల్లా ప్రజలకు మొబైల్ హంట్ సేవలు ఎంతో ఉప యో గకరం అన్నారు. ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. పోగొట్టుకున్న ఫోన్ రికవరీ చేసి బాధితులకు అందచేయడంతో బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేస్తూ పోగొట్టుకున్న మొబైల్స్ తిరిగి అందించడమే మొబైల్ హంట్ సేవల ప్రధాన ధ్యేయం అన్నారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా కేవలం వాట్సాప్ మేసేజ్ ద్వారా జిల్లా పరిధిలో చోరీ, మిస్ అయిన సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఇవ్వనున్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన వాట్సాప్ నెంబర్: 9154305600 ప్రారంభించిన అతి తక్కువ కాలంలో లక్షల విలువైన మొబైల్ ఫోన్లు సైబర్ క్రైమ్ టెక్నికల్ విభాగం రికవరీ చేసింది. మొబైల్ ఫోన్ల రికవరీలో శ్రమించిన సైబర్ క్రైమ్ అనాలసిస్ బృందాన్ని, పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బందిని అభినందించిన ఎస్పీ మిగిలిన మొబైల్స్ ను కూడా రికవరీ చేసి బాధితులకు అందజేస్తామన్నారు. ఎవరైనా సదరు వాట్సాప్ నంబర్ ను మిస్యూజ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

మీ వివరాలు పంపవలసిన విధానం: మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు ముందుగా మొబైల్ నంబర్:9154305600కు వాట్సాప్ ద్వారా ఒక మెసేజ్ ను పంపాలి. వెనువెంటనే ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా పోలీస్ పేరున మీ వివరాల కోసం పంపిన లింక్ వస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే గూగుల్ ఫారం ఓపెన్ అవుతుంది. ఆ వివరాలను పూరించాల్సి వుంటుంది. వివరాలు పంపిన వెంటనే కంప్లైంట్ లాడ్జి అవుతుంది. మీ వివరములు ఆధారంగా మీ మొబైల్ ని గుర్తించి, మీ మొబైల్ దొరికిన తరువాత ఎవరిదో వారికి దిస్తారు.

ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరిత గతిన పూర్తిచేసి, వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేప ట్టాలని అధికారులను కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆదేశిం చారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రభుత్వ ప్రాధా న్యత భవన నిర్మాణాల పురోగతిపై పంచాయతీ రాజ్ ఇంజ నీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రామ సచి వాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు మొదలైన ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. ఇంకా మొదలుకాని భవన నిర్మాణాలను త్వరగా మొదలు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజ నీరింగ్ అధికా రులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా పదవులు

నామమాత్రంగా పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లో ఎటు చూసినా పందులు, కోతులు, కుక్కలు మహిళలు, పిల్లలపై దాడిచేసిన సందర్భాలు అనేకం.. ఎన్నిసార్లు పంచాయతీ అధికా రులకు తెలిపినా, వినతి పత్రాలు ఇచ్చినా మండల అభివృద్ధి అధికారి, సర్పంచ్, పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదు. ఇటీవల దళిత వాడలో కుక్కలు పిల్లల పై దాడి చేయగా నివాసం ప్రజలు సంబంధిత అదికారుల దృష్టి కి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని తమ బాధలను పట్టించుకునే దెవరని ప్రశ్నిస్తున్నారు. కుక్కలు, కోతులు, పందుల నుండి రక్షణ కల్పించాలని వాటిని పట్టి ఊరికి దూరంగా తరలించేందుకు చర్యలు చేపట్టాలని రాపూరు పట్టణ ప్రజలు తెలిపారు. సచివాలయం 3 పరిధి లోని మద్దెల మడుగు ఇందిరా కాలనీలో ఇటీవల గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వచ్చినప్పుడు కూడా నీటి సమస్యలపై కాలనీ వాసులు గగ్గోలు పెట్టారు. వచ్చే నీరు సరిపోవట్లేదని తమకు దాహార్తి తీర్చాలని వేడుకున్నారు. ఇరిగేషన్ ఆఫీస్ ఎదురుగా రోడ్డుపై నీరు పారుతూనే ఉందని, బిట్ 3 సచివాలయం దగ్గరలోనే ఉంది. ఈ విషయం అధికారుల దృష్టికి పలుమార్లు తీసు కెళ్లినా కన్నెత్తి కూడా చూడట్లేదన్నారు. ఇంత అధ్వానంగా పంచాయతీ తయా రైందని నివాసులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చర్య లు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ సలహా దారులు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి ప్రభుత్వ కాంట్రాక్ట్ లెక్చరర్స్ సమస్యలపై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్ కు పనిచేసిన నెలలకు వేత నాలు చెల్లిం చాలని కోరారు. దానికి రామ కృష్ణారెడ్డి సాను కూలంగా స్పందించారు. సజ్జల రామకృష్ణారెడ్డి తో వివిధ ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయ సమస్యల గురించి మా ట్లాడారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎంవిఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ట్రాఫిక్ సిగ్నల్ నిబంధనను పాటించాలని ఎంవిఐ రాములు అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై నెల్లూరు పాలెం సెంటర్ వద్ద ఆటో వర్కర్స్ ఇతర వాహన దారులకు పలుసూచనలు చేసిన ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు అన్నారు. జంక్షన్ పాయింట్ వద్ద సిగ్నల్ పడినప్పుడు వాహనాలు నిలిపి ఇంజన్ ఆఫ్ చేసుకోవాలని తద్వారా వాతావరణ కాలుష్య నివారణ చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ సమయంలో ఫోన్ వచ్చినప్పుడు రోడ్డు పక్కన వాహనాన్ని నిలిపి మాట్లాడిన తర్వాతనే వాహనం లో వెళ్లాలని ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని సూచించారు. నెల్లూరు పాలెం సెంటర్‌లో ఉన్న వాహనదారులకు ఈ ట్రాఫిక్ నిబంధనలు, జాగ్రత్తలను సూచించిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అన్నారు.

33 వ డివిజన్ వాలంటీర్లకు ఘన సత్కారం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపంలో శనివారం 33వ కార్పొరేషన్ డివిజన్ సచివాలయం పరిధిలోని వాలంటీర్లను పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు వాలంటీర్లకు వందనం విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబా టులో ఉంటూ సేవలందిస్తున్న వాలం టీర్లను అభినందించారు. అత్యుత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ మేఘనాథ్ సింగ్, ప్రభాకర్, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రాపూరు ఎంపిడివో కార్యాలయాన్ని సందర్శించిన సిఈఓ

విశాలాంధ్ర-రాపూరు: నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి చిరం జీవి శనివారం రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని, వెపినాపి సచివాలయాన్ని తని ఖీ చేసి రికార్డులను పరిశీలించి కార్యాలయ సిబ్బంది కి తగు సూచనలు, సలహాలు తెలిపారని రాపూరు మండలాభివృద్ధి అధికారి వీర్రాజు తెలిపారు.

30వ రోజుకు వీధి వీధికి మీ కర్తం

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నగర శాసన సభ్యులు డాక్టరు పి అనిల్ కుమార్ యాదవ్ సూచనపై 14వ డివిజన్ లోని ప్రజల సమస్య లను స్వయంగా తెలుసుకొని, వాటిని పరిష్క రించేందుకు కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి చే పట్టిన ఉషోదయాన వీధి వీధికి మీ కర్తం కార్యక్రమం నేడు 30 వ రోజుకు చేరుకొంది. శనివారం ఏసి నగర్,పద్మావతి నగర్ లలో శానిటేషన్ సెక్రెటరీ వసితా రాణి శానిటరిమేస్త్రి లను వెంటబెట్టుకుని పర్యవేక్షించి కాలువల్లో పూడిక తీత, తీసిన పూడిక ను వెంటనే తొలగించాలని శానిటరీ సిబ్బందికి సూచించారు. ఏ సమస్య ఉన్నా తనకు తెలిపితే పరిష్కార దిశగా కృషి చేస్తానని కర్తం తెలిపారు.

శస్త్ర చికిత్స కోసం సీఎం సహాయ నిధి రూ.11 లక్షలు: ఎంపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఎనేమియా వ్యాధి బాధపడుతున్న మూడు సంవత్సరాల బాలుడి శస్త్ర చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి 11లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె సాహుల్ కుమారుడు మూడు సంవత్సరాల అష్రఫ్ యనేమియా వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో నెల్లూరు ఎంపీ కలిసి అభ్యర్థించారు. వారి అభ్యర్థనకు వెంటనే స్పందించిన నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా శస్త్రచికిత్సకు అవసరమయ్యే పదకొండు లక్ష రూపాయలకు సంబంధించిన ఎల్‌వోసీని శనివారం నెల్లూరు ఎంపీ కార్యాలయంలో బాలుడు తండ్రి ఎస్కే సాహుల్ అందించారు. తమ బిడ్డ ఆరోగ్యం కోసం అడిగిన వెంటనే సహాయం చేసిన ఆదాల ప్రభాకర్ రెడ్డి కి బాలుడు తండ్రి ఎస్‌కే సాహుల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి , దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య పాల్గొన్నారు.

వైభవంగా పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం,ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రం నందు స్వయంభువుగా వెలసిన పెనుశిల లక్ష్మీ నరసింహస్వామికి బ్రహ్మోత్సవాల అనంతరం 3 వ శనివారం పెంచల కోన క్షేత్రం భక్తులతో కిటకిటలా డింది. శనివారం ఉదయం 4 గంటలకు అభిషేకం,10.30 గంటల కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా పండితులు నాగరాజు స్వామి మంత్రోచ్చారణల మధ్య భక్తులు స్వామివార్ల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల విందుగా తిలకించారు. సాయంత్రం 5.30 గంటలకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహస్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధాన అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చా రణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) అనంతరం మాడ వీధుల్లో స్వామి వార్ల క్షేత్రోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తుల ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో సిబ్బందితో అన్ని సౌకర్యాలు కల్పించారు.

క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిధుల మంజూరుకు వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా క్రైస్తవులకు సంబంధించి క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు నిధులను మంజూరు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్య లు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్స్ అందరూ సమిష్టిగా వినతిపత్రం అందించారు. జిల్లాలోని క్రైస్తవ సోదరు లందరికీ ఎంతో ముఖ్యమైన క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు అవసరమైన నిధులను సీఎం మంజూరుచేయించి నిర్మాణంకు కృషి చేస్తానని, క్రిస్టియన్ కమిటీ హాల్ నిర్మాణంకు నిధులు సాధించడం తన బాధ్యతగా భావించి పూర్తి చేస్తామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి క్రైస్తవ సోదరులక హామీ ఇచ్చారు. తాము అడిగిన వెంటనే నిధులు మంజూరు విషయంలో స్పష్టమైన బాధ్యత హామీ ఇచ్చిన ఎంపీ ఆదాల ప్రభాకరెడ్డికి జిల్లా పాస్టర్స్ అసోసియేషన్స్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని క్రైస్తవ సోదరులందరూ ఓకే తాటిపై ఉండి గౌరవ ఎంపి శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి అండగా ఉంటామని క్రైస్తవ సోదరులు మాట ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలని,పనులు చేయలేని వారితో కలిసి ధర్నాలు చేయడం మంచి పద్ధతి కాదని ఎంపీ ఆదాల అన్నారు. ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు రెవ డాక్టర్ రాజశేఖర్ దాసరి పాల్గొన్నారు.

పుస్తక పఠనం, దినపత్రికల విశ్లేషణలపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: గ్రంథాలయాలలో వేసవి విజ్ఞాన శిక్షణా కార్యక్రమాలలో భాగంగా రా పూరు లోని గ్రంథాలయంలో 19 వ రోజు శుక్రవారం, 20 వరోజైన శనివారం గ్రంథాలయ ఇంచార్జి ధనమ్మ ప్రత్య క్ష పర్యవేక్షణలో 19 వ రోజు విద్యార్థులకు పుస్తక పఠనం, దిన పత్రిక విశేషాల వాటిపై అవగాహన, 20 వ రోజు శనివారం కథలు, కథనాలు క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రంథాలయ సహాయకుడు వేంకటేశ్వర్లు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహానాడులో కలిగిరి టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- నెల్లూరు: 27 వ తేది రాజమండ్రిలో జరిగిన నందమూరి తారక రామారావు 100వ శత జయంతి వేడుకల్లో కలిగిరికి చెందిన పలువురు టిడిపి నాయకులు హాజరయ్యారు. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు శత జయంతి వేడుకల్లో పాల్గొన్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినాదం చెప్పిన వ్యక్తి తెలుగు రాష్ట్రాల ఆశా కిరణం బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు, మహానాడులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ రైతు కార్యనిర్వహణ కార్యదర్శి బి, వెంకట్రామారావు, క్లస్టర్ ఇంచార్జి చీమల తాతయ్య, చంద్రమౌళి, గంగవరపు మదన్, గుణపాటి రవీంద్రారెడ్డి, బొగ్గవరపు వేణు,కే కొండలరావు పాల్గొన్నారు.

పూలే టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని నెల్లూరు సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలోని భవనం లో పూలే టీచర్స్ ఫెడరేషన్' ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా కౌన్సిల్ సమావేశం జరి గింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు ఎన్నికల పరిశీల కులుగా రాష్ట్ర కోశాధి కారి తుమ్మారవి ఎన్నికల అధికారిగా వ్యవహరిం చారు. రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా నూతన కమిటీకి ఎన్నికలు జరి గాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి వెంకటరత్నం, జిల్లా అధ్యక్షుడు మక్తాల నరేంద్ర,జిల్లా కోశాధికారి బొమ్మిశెట్టి ప్రసాద్, జిల్లా గౌరవాధ్యక్షుడు కె. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జడపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు యంసుబ్రహ్మణ్యం, డబ్బుగొట్టు వెంకటేశ్వర్లు, యు శివనాగులు, ఇండ్ల కిషోర్, మహిళా కార్యదర్శులు వి భారతి, అవధానం సుధేష్ణ, పంచేటి కవిత, ఆత్మకూరు భారతి లను, కార్యదర్శు లుగా కె వి సుధీర్, ఉదయగిరి జయరామయ్య, తంబి వెంకట రమణ య్య, కన్నెబోయిన రమేష్‌లను వాసిలి సురేష్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శాశ్వత బదిలీ కోడ్ రూపొందించి ప్రతీ వేసవి సెలవుల్లో బదిలీలు చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నష్టం వాటిల్ల కుండా ప్రతీ పాఠశా లలో సబ్జెక్ట్ టీచర్ల కొరత లేకుండా చూడాలని, దీనికోసం నెలవారీ శాశ్వత పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం రూ.12,50,520

విశాలాంధ్ర- వలేటివారిపా లెం: మండలంలోని మాల కొండ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవ స్థానం ను దర్శించుకు నేం దుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కలు తీర్చుకొన్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాం టి ఇబ్బందులు లేకుం డా ఏర్పాట్లు చేశారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు12,50,520 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 9,100 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 24,120రూ, తలనీ లాల ద్వారా రూ 81,750 రూ,వాహన పూజల ద్వారా 4,220రూ, ప్రత్యేక దర్శనం ద్వారా 4,08,300 రూపాయలు, స్థల పురాణం ద్వారా 660రూపాయలు ఆదాయం వచ్చింది. రూము అద్దెలు ద్వారా రూ.34,460,కవర్లు ద్వా రా రూ.10,200, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.1,99, 830, అన్న ప్రసాదాల ద్వారా రూ.4,27,380, వివాహాల ద్వా రా రూ.9,000 ,ఇతర విరాళాలు 41,500, మొత్తం రూ.12,50,520 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు ఆదాల శంకుస్థాపన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 41వ డివిజన్ ఇరుగాళమ్మ గుడి సెంటర్ సమీపంలోని మహేశ్వరి నగర్‌లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వైసీపీ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి 20 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ, పైప్ లైన్ పనులకు శనివారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజక వర్గం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కువాకల్లు విజయలక్ష్మి, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, మాజీ కార్పొరేటర్ పిండి సురేష్, నూనె మల్లికార్జున యాదవ్, హరిబాబు యాదవ్, ఆర్ ఎస్ ఆర్, పాలకీర్తి రవి, నరసింహారావు పా ల్గొన్నారు.

శ్రీపాండు రంగ స్వామి శిలా విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలోని సచివాలయం 2 పరిధిలోని సైదాదుపల్లి అరుంధతీయ వాడలో ఈ నెల 29 నుండి 31 వరకు సోమ, మంగళ, బుధవారాలలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీపాండు రంగ స్వామి యంత్ర శిలా విగ్రహప్రతిష్ట మహోత్సవం గ్రామ పెద్దలు పండితులచే నిశ్చయింపబడిన సుమూహూర్తం, మూడు రోజులు ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చివరి రోజు గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని కార్య నిర్వాహకులు తెలిపారు.

మాదిగల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి: ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర-రాపూరు: అహంకారానికి ఆత్మగౌర వానికి మధ్య పోరాటం అని వెంకటగిరి నియోక వర్గ ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జ్ గోవిందు రంగయ్య గడప గడపకు ఎమ్మార్పీఎస్ కార్యక్రమంలో భాగంగా రాపూరు మండలం వెలుగోనులో ఎంఆర్‌పీఎస్ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మార్పీ ఎస్ వెంకటగిరి నియోజకవర్గం ఇంచార్జ్ గోవింద రంగయ్య మాదిగ మాట్లాడుతూ మన సోదరులు అధికారం ఉందన్న అహంకారంతో మన ఆడబిడ్డలను అవమానపరిచి అందుకు ప్రశ్నించినందుకు మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వా లని డిమాండ్ చేసినందుకు 'మీరు బచ్చాగాళ్లు నేనే టాయిలెట్ రూమ్ కు తాళాలు వేయమన్నాను..' అని స్వయంగా నాతోనే ఫోన్లో మాట్లాడారని ఈ విషయాన్ని వదిలేసి మనం మౌనంగా ఉంటే మాదిగలు ఉనికే లేకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని మన ఉనికిని ఆత్మగౌరవాన్ని కాపాడుకోవ దానికి జూన్ 2 వ తేదీన మాదిగల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మాదిగ బిడ్డపై వుందన్నారు. రాజకీయ పార్టీల మీటింగులకు అధిక సంఖ్యలో పాల్గొని వాళ్ల సభలను విజయవంతం చేస్తున్నామని అయినా మనకు రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వ దం లేదన్నారు. మన సభను మనం విజయవంతం చేసుకోవ దం మనందరి బాధ్యత అని రాపూరు మండలంలోని మాదిగలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ వెంకటగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి గోవింద రంగయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హరికుం శ్రీరాములు, ఉపాధ్యక్షులు శాసన కృష్ణయ్య, పెద్ద మాదిగ, పోతయ్య, లక్ష్మయ్య , ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడులో రాపూరు టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపి నారా చంద్రబాబు నాయుడు సారధ్యం లో రాజమహేంద్రవరంలో రెండు రోజులు శనివారం, ఆదివారం నిర్వహిస్తున్న మహానాడు మహోత్సవ సంబ రాలకు రాపూరు మండల టిడిపి నాయకులు, మండల అధ్యక్షులు దందొలు వేంకటేశ్వరరెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికారి ప్రతినిధి నువ్వుల శివరామ కృష్ణ, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్ల పొడి రాఘవరెడ్డి, రాష్ట్ర ఎస్సిసెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పచ్చిగళ్ళ రత్నం, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వలంటీర్లకు వందనం

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: మండలం శాఖవరం గ్రామంలో గల గ్రామసచి వాల యంలో గౌరవ సర్పంచ్ గద్దం భవాని, యం.పి.టి.సి వడ్లమూడి జయమ్మ, ఎంపీడీఓ రఫిక్ అహ్మద్, మండల వ్యవసాయ అధికారి యం. హేమంత్ భరత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, వలేటివారిపాలెం పీఏ సీసీ సొసైటీ చైర్మన్ వడ్లమూడి రమేష్ ఆధ్వర్యం లో గ్రామ సచివాలయంలో వాలంటీర్లకు వందన జరిగింది. కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావడానికి ప్రజలకు-ప్రభుత్వంకు మధ్య అనుసంధానకర్తలు గా వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మనుబోలులో మరో రోడ్డు ప్రమాదం- ఒకరు మృతి

విశాలాంధ్ర -మనుబోలు: ఇన్నోవా లారీని ఢీకొని ముగ్గురు మృతి చెంది రెండు రోజులు గడవక ముందే మళ్లీ మనుబోలు జాతీయ రహదారిపై మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మనుబోలు మండలం బద్దివోలు క్రాస్ రోడ్డు వద్ద వోల్వో బస్సు స్కూటరును ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి మండలంలోని బద్దెవోలు క్రాస్ రోడ్డు జాతీయ రహదారివద్ద గూడూరు వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న వోల్వా బస్సు గూడూరు వైపు నుండి బద్దివోలు వెళుతున్న స్కూటరును ఢీకొనడంతో కోట మండలం చంబడపాలెం గ్రామానికి చెందిన వీరాస్వామి. అక్కడకక్కడే మృతి చెందారు. బైక్ వెనుక ఉన్న సునీల్ కు తీవ్ర గాయాలైన స్థానికులు సునీల్ ను గూడూరు ఏరియా హాస్పిటల్ కి తరలించారు. సమాచారం తెలుసుకున్న మనుబోలు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ప్రధాన కోడలు అయిన బద్దివేలు క్రాస్ రోడ్డు కాగితాలపూర్ రోడ్డు కొండూరు సత్రం పోర్టు రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు బారికోడ్లు ఏర్పాటు చేసి ఉండేదని ప్రస్తుతం అవి లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చేసు కుంటున్నాయని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక నైనా ప్రమా దాల నివా రణకు పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పేదవాడి సొంతింటి కల నిజం చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కామిరెడ్డిపాడు సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వంసమస్యల పరిష్కారానికి కృషి చేస్తా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాని స్వంతింటి కలను నిజం చేసే సద్దుద్దేశంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు మంజూరు చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాలతో నూతనంగా గ్రామాలే ఏర్పడనున్నాయని ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అనంతసాగరం మండలం కామిరెడ్డిపాడు సచివాలయం పరిధిలోని కామిరెడ్డిపాడు, మంగుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి అందచేసిన సంక్షేమ లబ్ధి కరపత్రాలను వారికి అందచేసి ప్రతి పథకం వచ్చింది కదా? అంటూ లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.అర్హతే ప్రమాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఆయన అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి లబ్దిదారునికి చేరుతున్నాయా లేదా అని తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పర్యటిస్తున్నామని, ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి పలువురు తమ శ్మశాన వాటికకు దారి సమస్య ఉందని, పరిష్కరించాలని కోరడంతో వెంటనే అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పలువురు రెవెన్యూ సమస్యలు, భూ సమస్యలు ఆయన దృష్టికి తీసుకురావడంతో అధికారులతో మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలువురు వృద్ధులు ఎమ్మెల్యే వద్దకు వచ్చి మాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని పథకాలను సకాలంలో అందచేస్తున్నారని ఆనందంగా ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గడప గడ ప కు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని 93 సచివా లయాల్లో 55 సచివా ల యంలో పర్యటిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కామిరెడ్డిపాడు సచివాలయం పరిధిలో రూ.16 కోట్ల సంక్షేమ, అభివృద్ధి పనుల కోసం అందచేశారని వివరించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదలందరికి స్వంతింటి కలను నిజం చేసేందుకు ఈ రోజు 51 వేల ఇళ్ల పట్టాలను అందచేసి వాళ్ల కళ్లలో ఆనందం నింపారని తెలిపారు. మొత్తం మీద రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలకు వారి స్వంతింటి కళను నిజం చేసు కునేలా ఇళ్ల పట్టాల పంపిణీ జరిగిందని వివరించారు. దీంతో నూతనంగా ఊళ్లే ఏర్పడుతున్నాయని అ న్నారు. సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందరం తోడుగా నిలుద్దామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా గృహాలు మంజూరైన లబ్దిదారులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రవమ్‌రెడ్డి పలువురు లబ్దిదారులకు ఇళ్లపట్టాలను అందచేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న ఇంటి స్థలాల్లో ఇళ్లను త్వరగా నిర్మించుకోవాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వారికి తెలిపారు.

అపార్టుమెంట్ వాసులు తడి, పొడి డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని, ప్రతీ అపార్ట్మెంట్ లో పెద్ద డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఫతేఖాన్ పేట, రైతు బజార్, టెక్కెమిట్ట, మాగుంట లే అవుట్, లెక్చరర్స్ కాలనీ, క్రాంతి నగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ శనివారం ఉదయం 6.30 గంటలకు పర్యవేక్షించారు. డ్రైను కాలువల్లో క్రమం తప్పకుండా పూడికతీత పనులను చేపట్టాలని, సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. వీధుల్లోని లిఫ్ట్ పాయింట్ల వద్ద నుంచి చెత్తను సేకరించవద్దని, కచ్చితంగా డోర్ టు డోర్ చెత్త సేకరణ మాత్రమే జరిగేలా పర్యవేక్షించాలని, డివిజను పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయాలని శానిటేషన్ కార్యదర్శు లను కమిషనర్ ఆదేశించారు. అనంతరం సరస్వతి నగర్ లోని అపార్ట్మెంట్ వాసులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ అపార్ట్మెంట్ లోని అన్ని ఫ్లాట్ల యజమానులు తడి, పొడి చెత్త సేకరణకు విధిగా పెద్ద డస్ట్ బిన్ లను ఉంచాలని సూచించారు. పెద్ద డస్ట్ బిన్ లను అపార్ట్మెంట్ వాసులంతా వినియోగించేలా అవగాహన కల్పించి అపార్ట్మెంట్ ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.తడి, పొడి చెత్తను విడివిడిగా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామని, చెత్తను రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చి తిరిగి వినియోగంలోకి తీసుకురాగలమని కమిషనర్ ప్రజలకు వివరించారు. వాహనాలకు కాకుండా బహిరంగ ప్రదేశాల్లో, డ్రైను కాలువల్లో చెత్తను వేయడం వలన దోమల వ్యాప్తి పెరిగి అనారోగ్యాలు కలుగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.